
పర్సనల్ లోన్స్ ప్రారంభం 10.99%*. 17 ప్రముఖ బ్యాంకుల నుంచి కోట్ పొందండి.


అర్జున్ రెడ్డి ఆవేశపూరిత వ్యక్తిత్వాన్ని చూడండి


క్రెడిట్ కార్డు కోసం చూస్తున్నారా? ఫారం నింపి క్యాష్‌బ్యాక్ పొందండి.

ads by adgebra

## 2018 లో మనం... – -ప్రతాప వెంకట సుబ్బారాయుడు




ఆనందోత్సవాలతో, కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాం.


విష్యూ హేప్పీ న్యూ ఇయర్ అంటూ శ్రేయోభిలాషులందరూ నలిపేసిన చేతులు తీయని నొప్పి కలిగిస్తుంటాయి. పెళ్లిల్లు శుభ కార్యాల విందుల్లో పంక్తి భోజనాలు, బిర్యానీతో బఫేలు తింటే తృప్తి  కలుగుతుందో లేదో కాని డిసెంబర్ 31 నాటి అర్ధరాత్రి తిన్న కేక్, కూల్ డ్రింక్స్, మరో రకమైన 'డ్రింక్స్' గుర్తుకొచ్చినప్పుడల్లా మనసులో ఒక రకమైన కిక్ కలుగుతుంది. తెలుగు పండగలకి ఊరంతా ఒకటై వేడుక చేసుకుంటారేమో కానీ అరచి అల్లరి చేస్తూ భీభత్సం చేయరు. ఎంతైనా ఇంగ్లీషోళ్ల పద్దతే వేరు. ఈ ఫెస్టివల్ కు, గెట్ టు గెదర్ కు పొద్దున్నే తలంటు పోసుకోనక్కర్లేదు. పసుపు బొట్టు పెట్టిన కొత్త బట్టలు కట్టుకోనకర్లేదు. పెద్దల కాళ్లకు దణ్ణం పెట్టనక్కర్లేదు, గుడికి వెళ్లనక్కర్లేదు, అర్చనలూ పూజలూ అసలే అఖ్ఖర్లేదు. ఎలా ఉన్న వాళ్ళం అలా వెళ్లిపోయి క నిపించిన వాళ్లకు విష్ చేస్తే చాలూ, అందరూ 'కలసి పోతారు'. ఆ తర్వాత సందడే సందడి. అసలు దారి కన్నా అడ్డదారే కదా ప్రీతి. అందుకే అన్ని సంస్కృతీ సంప్రదాయాల్లోకి ఇంతలా చొచ్చుకుపోయారు. 'మన భాషా, మన సంస్కృతి' అని పెద్దలు ఎంత గొంతు చించుకున్నా, మనం పెడ చెవిన పెట్టేదీ అందుకే. ముందొచ్చిన చెవుల కన్నా వెనకొచ్చిన కొమ్ములు ఎప్పుడూ వాడే. ఇది ఒకప్పుడు ఫ్యూచర్ ను దివ్యదృష్టితో వీక్షిస్తూ మనవాడు చెప్పిందే. అది నిజమవకపోతే ఎలా?


బాల్యం నుంచి కుర్రతనంలోకి ప్రవేశించగానే వీపుకు అదృశ్య రెక్కలు వచ్చినట్టుగా విదేశాలకు ఎగిరెళ్లిపోదామనే తపన నిలువ నీయదు. వెళ్లిపోతారు. అంతెత్తు ఎగరడం రాని, ఎగరలేని కన్నవాళ్లు దిక్కుతోచని పక్షులై ఇక్కడే మిగిలిపోతారు.

ఇంగ్లీషు వాళ్లని తరిమేశామని మురిసిపోయామేగానీ మనవాళ్లు ఆ దేశాలకి తరలి వెళ్లిపోతారని స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ఊహించి ఉండం.
దాన్ని సమర్థించుకుంటూ ఇంతకు ముందు వసుధైక కుటుంబం అనుకునేవాళ్లం, ఇప్పుడు అందంగా దాన్నే గ్లోబలైజేషన్ అంటున్నాం.


అర్జున్ రెడ్డి ఆవేశపూరిత వ్యక్తిత్వాన్ని చూడండి


ఒకే ఒక క్లిక్‌పై ిటీ బ్యాంక్ క్రెడిట్ కార్డు పొందండి!


నేరం స్నేహాన్ని నాశనం చేస్తుందా? ఇప్పుడు చూడండి


పర్సనల్ లోన్స్ ప్రారంభం 10.99%*. 17 ప్రముఖ బ్యా నుంచి కోట్ పొందండి.

ఎగురగలిగినంత ఇక్కడే (మన దేశంలోనే) ఎగురుదాం. ఎదగగలిగినంతా ఇక్కడే ఎదుగుదాం.

ఇన్నన్ని అవకాశాలు, వనరులూ సృష్టిలో ఏ జీవికీ లభించవు. అందుకే మనిషి జీవితం ఓ అద్భుతం. అయితే ఆ అద్భుతాన్ని మనం గుర్తించడం లేదు.

ఆశలూ, కోరికలు ఉన్నతాశయం కోసం కాకుండా తాత్కాలిక అవసరాలు, ఆనందాలకు పరిమితం చేసుకుంటున్నాం. అదే మనసును ఊబిలో ఉంచుతోంది.

చెత్తను ప్రోది చేసుకుని దాచుకుంటున్నాం. ఉపయోగమైన వాటిని అశ్రద్ధ చేస్తున్నాం.


ఒక్కసారి చుట్టూ చూడండి. వచ్చిన అవకాశాలని సద్వినియోగపరచుకుని, లేని అవకాశాలని సృష్టించుకుని ఆకాశమే హద్దుగా, అప్రతిహతంగా ఎలా ఎదుగుతున్నారో. మనకేం తక్కువ? మనమెందులో తక్కువ?

ఒక్కసారి స్వేచ్ఛగా ఎగురుదాం, ఇంకాస్త పైకి ఎగురుదాం, పక్షిలా ఎగరడం అలవాటు చేసుకుందాం. ఆకాశం నుంచి ఈ భూమిని చూస్తే మీరేం సాధించారో అవగతమవుతుంది. జీవితమంటే ఇది అన్న అపరిమిత తృప్తి కలుగుతుంది. అలాంటి అనిర్వచనీయ స్థితిలో గుండెల్నిండా సంతోషపు గాలిని పీల్చుకుంటూ 2019 లోకి అడుగుపెడదాం. దానికి 2018ని పునాదిని చేసుకుందాం.


మనలో ఎంతమంది గోల్ అచీవర్స్ ఉంటారో వెళ్తూ, వెళ్తూ 2018 నిగ్గుదేలుస్తుంది. 2019 లో మళ్లీ మనం ఈ విషయం మాట్లాడుకుందాం.

"I wish you all the best"

★★★★★


పర్సనల్ లోన్స్ ప్రారంభం 10.99%*. 17 ప్రముఖ బ్యాంకుల నుంచి కోట్ పొందండి.



అర్జున్ రెడ్డి ఆవేశపూరిత వ్యక్తిత్వాన్ని చూడండి



The Latest Addition To Shruti'S Wardrobe Essentials

ads by adgebra


అర్జున్ రెడ్డి ఆవేశపూరిత వ్యక్తిత్వాన్ని చూడండి


ఒకే ఒక క్లిక్‌పై సిటీ బ్యాంక్ క్రెడిట్ కార్డు పొందండి!


నేరం స్నేహాన్ని నాశనం చేస్తుందా? ఇప్పుడు చూడండి


పర్సనల్ లోన్స్ ప్రారంభం 10.99%*. 17 ప్రముఖ బ్యా
నుంచి కోట్ పొందండి.

×

**4 Comments** Sort by Oldest

Add a comment...

**I wanna fun**
ఈ ఫెస్టివల్ కు, గెట్ టు గెదర్ కు పొద్దున్నే తలంటు పోసుకోనక్కర్లేదు. పసుపు బొట్టు పెట్టిన కొత్త బట్టలు కట్టుకోనకర్లేదు. పెద్దల కాళ్లకు దణ్ణం పెట్టనక్కర్లేదు, గుడికి వెళ్లనక్కర్లేదు, అర్చనలూ పూజలూ అసలే అఖ్ఖర్లేదు. ఎలా ఉన్న వాళ్ళం అలా వెళ్లిపోయి కనిపించిన వాళ్లకు విష్ చేస్తే చాలూ, అందరూ 'కలసి పోతారు'. ఆ తర్వాత సందడే సందడి
Unlike · Reply · 2 · Jan 5, 2018 2:38pm

> **Subbarayudu Prathapa Venkata** · Bhavan's Sri Ramakrishna Vidyalaya
> Thank you
> Like · Reply · 11 hrs

**Srilakshmi Suvarchala** · Govt.Degree College chodavaram
చాలా బాగుంది ఆచరిద్దాం
Like · Reply · Jan 5, 2018 5:16pm

> **Subbarayudu Prathapa Venkata** · Bhavan's Sri Ramakrishna Vidyalaya
> Thank you
> Like · Reply · 11 hrs

**Parnandi Venkata Rama Sarma** · Mrs. A. V. N. College
2018 కొత్త సంవత్సర వేడుకల సందర్భం గా ఈమధ్య ఒక కొత్త నినాదం బయలుదేరింది. "కొత్త సంవత్సర వేడుకలు పాశ్చాత్య సంస్కృతి. దాన్ని విడనాడండి.మన సంస్కృతి ప్రకారం ఉగాదే అసలైన కొత్త సంవత్సరం. ఆరోజే కొత్త సంవత్సర అభినందనలు తెలపండి. జనవరి ఒకటి నాడు కాదు" అని. మీరు చెప్పినట్లు డిసెంబర్ 31 రాత్రి ఫెస్టివల్ కు ఏ ఆర్భాటాలు అక్కరలేదు. కానీ ఇన్నేళ్ల లేనిది హఠాత్తు గా ఈ సంవత్సరమే మనమేదో కోల్పోయినట్టు, మన భాష ని సంస్కృతి ని మరచిపోయినట్టు ఈ హడావుడి దేనికో అర్థం కాలేదు. మన సంస్కృతి ఏనాడు మనం మరచిపోలేదు. భోగీ, సంక్రాంతి కనుమ మూడురోజులు, ఉగాది, తదితర సకల పండుగలు సంప్రదాయ బద్ధం గా జరుపుకుంటూనే ఉన్నాం. పైగా మునుపటిమీద భక... See More
Unlike · Reply · 2 · Jan 5, 2018 8:10pm

> **Subbarayudu Prathapa Venkata** · Bhavan's Sri Ramakrishna Vidyalaya
> సవిస్తారంగా, మరో చక్కటి వ్యాసంగా అందించిన మీ అర్థవంతమైన ఆవేదనకు అభినందనలు. ధన్యవాదాలు.
> Like · Reply · 1 · 11 hrs
>
> **Parnandi Venkata Rama Sarma** · Mrs. A. V. N. College
> Subbarayudu Prathapa Venkata ధన్యవాదములు సర్.
> Like · Reply · 6 hrs

**వాసుదేవమూర్తి శ్రీపతి** · Lyricist at Telugu Film Industry
కాలాన్ని వ్యర్థపరుచుకోకుండా, అర్థవంతంగా మార్చుకోండి అని చాలా గొప్పగా చెప్పారు గురువుగారు.
Like · Reply · 4 hrs

Facebook Comments Plugin

మరిన్ని శీర్షికలు

- చమత్కారం - భమిడిపాటిఫణిబాబు
- జయజయదేవం - - డా. ఎస్. జయదేవ్ బాబు
- ఉత్తమ కామెంట్ కి మా బహుమతి - ..
- విహారయాత్రలు - కర్రా నాగలక్ష్మి
- 5-1-2018 నుండి11-1-2018 వారఫలాలు - - డా. టి. శ్రీకాంత్
- ఉల్లిపచ్చడి - పి . శ్రీనివాసు

మీ రచనలు పంపవలసిన చిరునామా :

Serials Videos
Stories Submit Article
Columns Contact

అర్జున్ రెడ్డి ఆవేశపూరిత వ్యక్తిత్వాన్ని చూడండి
ఒకే ఒక క్లిక్‌పై సిటీ బ్యాంక్ క్రెడిట్ కార్డు పొందండి!
సేరం స్నేహాన్ని నాశనం చేస్తుందా? ఇప్పుడు చూడండి
పర్సనల్ లోన్స్ ప్రారంభం 10.99%*. 17 ప్రముఖ బ్యా
నుంచి కోట్ పొందండి.